క్లుప్తంగా

క్రికెట్ టోర్నీ ప్రారంభం



టోర్నీను ప్రారంభించిన జెడ్పీటీసీ వీర్రాజు, సీఐ రాంబాబు, సర్పంచ్ చిట్టమ్మ

అడ్డతీగల: సంక్రాంతి పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని అనంత చక్రరావు ప్రభుత్వ జూనియర్ కళాశాల మైదానంలో అల్లూరి మెమోరియల్ క్రికెట్ టోర్నీ శుక్రవారం ప్రారంభమైంది. జెడ్పీటీసీ సభ్యుడు మద్దాల వీర్రాజు, సీఐ వై.రాంబాబు, సర్పంచ్ పప్పుల చిట్టమ్మ తదితరులు పోటీలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్రీడల పోటీల వల్ల గ్రామీణ ప్రాంత యువతలోని క్రీడా నైపుణ్యం బయట పడుతుందన్నారు. స్నేహభావంతో ప్రతి క్రీడాకారుడు మెలిగి పోటీల్లో పాల్గొనాలన్నారు. క్రీడాకారులు తదితరులు పాల్గొన్నారు.

పేకాట, కోడిపందాలకు దూరంగా ఉండాలి



మాట్లాడుతున్న సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ మోహన్‌కుమార్

రంపచోడవరం: మండలంలోని బోర్నగూడెంలో శుక్రవారం సీఐ వాసా వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పరివర్తన కార్యక్రమం నిర్వహించారు. ఏఎస్పీ జగదీష్ అడహళ్లి ఆదేశాల మేరకు పరివర్తన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. సీఐ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ సంక్రాంతి పండుగను కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందంగా జరుపుకోవాలన్నారు. ఎస్ఐ మోహన్‌కుమార్ మాట్లాడుతూ సంక్రాంతి పండగా సందర్భంగా పేకాట, కోడి పందాలు, గుండాట వంటివి వాటికి దూరంగా ఉండాలన్నారు.ఇటువంటి ఆటలు ఆడితే చట్టప్రకారం చర్యలు తప్పవన్నారు. రానున్న సార్వత్రిక ఎన్నికలపై అవగాహన కల్పించారు. ఏఎస్ఐ రాజు, పోలీస్ స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

504 మందికి రక్త పరీక్షలు

రాజవొమ్మంగి: ఫైలేరియా వ్యాధి నిర్ధారణ కోసం రాజవొమ్మంగిలో గురువారం రాత్రి 8 గంటల నుంచి అర్ధరాత్రి ఒంటి గంట వరకు పలుప్రాంతాల్లో శిబిరాలు నిర్వహించారు. ఈ మేరకు పలువురిని రక్త పూతలు సేకరించినట్టు స్థానిక పీహెచ్‌సీ వైద్యాధికారి డాక్టర్ సుష్మా తెలిపారు. ఇంటింటా సర్వేలో భాగంగా ఆరు బృందాలుగా ఏర్పడి మొత్తం 504 మందికి పరీక్షలు చేశామన్నారు. మలేరియా సబ్ యూనిట్ ఆఫీసర్ చీడిపల్లి ప్రసాద్, సీహెచ్‌వో పద్మావతి, ఎంటీఎస్ రాజారెడ్డి, హెచ్‌వీలు రమాబాయి, లక్ష్మమ్మ, ఎంఎల్‌పీహెచ్‌లు రామారావు, లక్ష్మణ్, ఎల్టీలు తమ్మారావు, వెంకటలక్ష్మి పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

రాజవొమ్మంగి: వాతంగి, ఓగిపాలెం, జడ్డంగి గ్రామాల్లోని పోలింగ్ కేంద్రాలను సీఐ స్వామి నాయుడు శుక్రవారం పరిశీలించారు. పోలింగ్ కేంద్రాలకు విద్యుత్ సరఫరా, మరుగుదొడ్లు, దివ్యాంగుల కోసం ర్యాంప్‌లు తదితర ఏర్పాట్లను చూశారు. ఉన్నతాధికారుల ఆదేశాల జారీ చేయగా పోలింగ్ కేంద్రాన్ని పరిశీలిస్తున్నట్టు సీఐ స్వామినాయుడు విలేకరులకు చెప్పారు. ఎస్ఐ రఘునాథరావు, సిబ్బంది ఉన్నారు.

ప్రజారోగ్యానికి పెద్దపీట



వైద్య పరీక్షలను పర్యవేక్షిస్తున్న వైద్యాధికారి కమలకుమారి తదితరులు

అరకులోయ రూరల్: ప్రజారోగ్యానికి ప్రభుత్వం పెద్దపీట వేసిందని మండల పార్టీ ప్రధాన కార్యదర్శి రంజిత్‌కుమార్ చెప్పారు. చినలబుడులో శుక్రవారం రెండో విడత జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ప్రత్యేక వైద్యులతో 157 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. ఆయన మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సు రక్ష వైద్య శిబిరాలతో మెరుగైన వైద్యం అందిస్తుందన్నారు. ఇంటింటికీ సంక్షేమ పథకాలు అందించి సీఎం జగనన్న ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. డీడీవో గురుమూర్తి, పంచాయతీ కార్యదర్శి నిర్మల, వైద్యాధికారులు కమలకుమారి, నాయక్, పావనీ, నాయుడు పాల్గొన్నారు.



కాశీపట్నంలోని గ్రామ సచివాలయం



చిలకలగెడ్డలోని గ్రామ సచివాలయం



లుంగపర్తిలోని గ్రామ సచివాలయం



సేవలకు నిలయాలు.. సచివాలయాలు

ప్రజల ముంగిటకు ప్రభుత్వ సేవలు
నియోజకవర్గంలో 115 గ్రామ సచివాలయాలు
ఆనందంలో గిరిజనులు



లోతేరులోని గ్రామ సచివాలయ భవనం

అరకులోయటౌన్: సమస్త సేవల నిలయంగా, ప్రజా సమస్యల పరిష్కార వేదికగా సంక్షేమాన్ని అందించే దీపికగా ప్రభుత్వ సేవలను అందిస్తూ సచివాలయ వ్యవస్థ ప్రజల ప్రసంశలు అందుకుంటోంది. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రజలకు ప్రభుత్వ సేవలందించేందుకు ప్రతిష్టాత్మకంగా సచివాలయ వ్యవస్థను ప్రారంభించారు. గ్రామ, వార్డు సచివాలయ వ్యవస్థకు ఆర్డినెన్స్‌ను ప్రభుత్వం తీసుకొచ్చింది. ప్రభుత్వ లక్ష్యాన్ని సాధించి సచివాలయ సిబ్బంది ప్రజల చేత శభాష్ అనిపించుకుంటున్నారు.

115 సచివాలయాలు 1265 మంది సిబ్బంది

అరకులోయ నియోజకవర్గంలోని అరకులోయ, అనంతగిరి, డుంబ్రిగుడ, హుకుంపేట, పెదబయలు, ముచ్చంగిపుట్ ఆరు మండలాల్లో 115 సచివాలయాలు ఉన్నాయి. ఒక్కో సచివాలయానికి రూ. 45 లక్షలు కేటాయించారు. మొత్తం అన్ని సచివాలయాల్లో 1265 మంది వివిధ శాఖల సిబ్బంది అంకితభావంతో పనిచేస్తున్నారు. నియోజకవర్గంలో అన్ని సచివాలయాల నూతన నిర్మాణాలకు రూ.51.75కోట్లు ప్రభుత్వం కేటాయించింది. నియోజకవర్గంలో ఇప్పటి వరకు 18 సచివాలయ భవనాలను పూర్తి చేశారు. మరో 97 సచివాలయాలు నిర్మాణ దశలో ఉన్నాయి. పూర్తి పారదర్శకంగా, సమర్థవంతంగా సచివాలయ సిబ్బంది విధులు నిర్వర్తిస్తూ ప్రజల మన్ననలు పొందుతున్నారు.

సేవలన్నీ ఒకే గూటికి ..గత ప్రభుత్వ హయంలో కుల, ఆదాయ ధ్రువీకరణ పత్రాల కోసం కాళ్లరిగేలా తిరగాల్సి వచ్చేది. నేడు ఒక్కో సచివాలయంలో అన్ని సేవలు అందుతున్నాయి. సచివాలయంలో పంచాయతీ, గ్రామ మహిళా సంరక్షణ, రెవెన్యూ సెక్రటరీలు, డిజిటల్, వెల్ఫేర్, ఎడ్యుకేషన్, వెటర్నరీ, ఎమర్జెన్సీ, సర్వే, అగ్రికల్చర్ అసిస్టెంట్‌లు, ఏఎన్ఎంలు కలిసి మొత్తం 11 మంది వివిధ శాఖల అధికారులు సేవలు అందిస్తున్నారు. సచివాలయాల కేంద్రంగా రైతు భరోసా కేంద్రాలు, మల్టీపర్పస్ ఫంక్షనల్ సెంటర్లు, వైఎస్సార్‌హెల్త్ క్లినిక్ వివిధ సేవలు ప్రజలకు అందిస్తున్నాయి. నేడు సచివాలయ స్థాయిలో గ్రామాభివృద్ధి ప్రణాళిక రూపొందిస్తున్నారు.

జగనన్నకు రుణపడి ఉంటాం



గతంలో కుల, ఆదాయ, ఇతర ధ్రువపత్రాల కోసం మండల కేంద్రానికి వారం , పది రోజుల పాటు తిరిగేవాళ్లం. ప్రస్తుతం సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన సచివాలయ వ్యవస్థతో గ్రామంలోనే అన్ని సేవలు పొందుతున్నాం. ఆర్థికంగా పైసా ఖర్చులేకుండా సేవలందుతున్నాయి,. సిఎం జగన్‌కు రుణపడి ఉంటాం.

– ఎస్.శాంతి, కోడిపుంజువలస గ్రామం, అరకులోయ మండలం

గడవులోగా పనులు పూర్తి



అరకులోయ అసెంబ్లీ నియోజకవర్గం పరిధిలో 18 సచివాలయాలు పూర్తి కాగా 97 వివిధ దశలో ఉన్నాయి. పనులు పూర్తి చేయాలని కాంట్రాక్టర్లుకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేశారు. పనులు చేయని వారికి పక్కన పెట్టి కొత్త వారికి పనులు అప్పగించాం. గడవులోగా పనులు పూర్తయ్యేలా చర్యలు తీసుకుంటాం.

– ఆర్.రామమ్, డీఈఈ, పీఆర్ డిపార్టుమెంట్, అరకులోయ

పరిసరాల పరిశుభ్రతతోనే ఆరోగ్యం



అవగాహన కల్పిస్తున్న ఎంపీడీవో వెంకటేష్, తహసీల్దార్ వేణుగోపాల్

అరకులోయ రూరల్: పరిసరాల పరిశుభ్రతతోనే ప్రజల ఆరోగ్యానికి భద్రత కలుగుతుందని తహసీల్దార్ వేణుగోపాల్, ఎంపీడీవో వెంకటేష్ తెలిపారు. మండల కేంద్రంలోని ప్రధాన రహదారిలో శుక్రవారం మండల పరిషత్ ఆధ్వర్యంలో స్వదేశ్ దర్శన్ స్వచ్ఛత డ్రైవ్ ప్రారంభించారు. వివిధ ప్రాంతాల్లో ఆయా శాఖల ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు చెత్తలను తొలగించి శుభ్రం చేశారు. అనంతరం ర్యాలీ చేసి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టణంలో అపరిశుభ్రం లేకుండా ఉండేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలన్నారు, వ్యాపారస్తులు, హోటల్,రిసార్ట్స్ నిర్వహకులు చెత్తలను ఎక్కడ పడితే అక్కడ పడేయకుండా డస్ట్‌బిన్‌లు ఏర్పాటు చేసుకోవాలన్నారు, నిబ్బంధనలు అతిక్రమిస్తే శాఖపరమైన చర్యలు తప్పదన్నారు, చెత్తలు రోడ్లపై,డ్రైనేజీల వద్ద వేసిన్నట్లు గుర్తిస్తే నోటిసులు ఇచ్చి ఫైన్ కట్టిస్తామన్నారు, ప్రజలందరూ వ్యక్తిగ పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు, పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుకోంటేనే అందరూ ఆరోగ్యంగా ఉండగలమన్నారు. ఈవోపీఆర్డీ వెంకటరావు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయం, ఉద్యోగులు, గ్రామ వలంటీర్లు పాల్గొన్నారు.

పార్టీ విజయానికి సమష్టిగా పనిచేయాలి



మాట్లాడుతున్న పార్టీ అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు

పాడేరు : రాష్ట్రంలో వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేసుకునేందుకు ప్రతి ఒక్క కార్యకర్త, నాయకుడు శక్తి వంచన లేకుండా కృషి చేయాలని వైఎస్సార్‌సీపీ పాడేరు అసెంబ్లీ నియోజకవర్గ సమన్వయకర్త మత్స్యరాస విశ్వేశ్వరరాజు అభ్యర్థించారు. పాడేరులో తన నివాసంలో శుక్రవారం పాడేరు, జి. మాడుగుల మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. విశ్వేశ్వరరాజు మాట్లాడుతూ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరికి పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఇందుకు తనను ఇన్‌చార్జిగా నియామకమే ఓ ఉదాహరణ అన్నారు. పాడేరు అసెంబ్లీ నియోజకవర్గంలో పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించి జగన్‌మోహన్‌రెడ్డిని మరోసారి ముఖ్యమంత్రిగా చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లి మరింత అవగాహన కల్పించాలన్నారు. పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి మంగ్లన్నదొర, మండల పార్టీ అధ్యక్షుడు రాంబాబు, జి.మాడుగుల వైస్ ఎంపీపీ సత్యనారాయణ, పార్టీ పంచాయతీరాజ్ విభాగ జిల్లా అధ్యక్షుడు చిట్టిబాబు, మండల సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు బసవన్నదొర, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఆర్‌బీకేలను సద్వినియోగం చేసుకోవాలి



చింతపల్లిలో మాట్లాడుతున్న జెడ్పీటీసీ బాలయ్య



దేవీపట్నంలో మాట్లాడుతున్న ఎంపీపీ మురళి

చింతపల్లిరూరల్: గిరిజన రైతులు రైతు భరోసా కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని జెడ్పీటీసీ సభ్యుడు పోతురాజు బాలయ్య అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం వ్యవసాయ శాఖ అధికారులు, రైతు భరోసా సిబ్బందితో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతు భరోసా సిబ్బంది విధులను బాధ్యతతో నిర్వహించి రైతులకు సకాలంలో తగు వ్యవసాయ సలహాలు, సూచనలు అందించాలన్నారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ప్రభుత్వం రాగి కోనుగోళ్లు చేస్తున్నందున రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. వ్యవసాయ సలహా మండలి చైర్మన్ వంతల రాజారావు, ఎంపీడీవో ఆశా జ్యోతి, మండల వ్యవసాయ అధికారి శ్రీనివాసరావు, వ్యవసాయ సలహా మండలి సభ్యుడు కరుణానిధి తదితరులు పాల్గొన్నారు.

దేవీపట్నం: రైతులకు అవసరమైన అన్ని రకాల సేవలు అందించేందుకు రైతు భరోసా కేంద్రాలు ఏర్పాటు చేసినట్టు ఎంపీపీ కుంజం మురళీ అన్నారు. మండలంలోని ఇందుకూరుపేట ఆర్‌బీకెలో దేవీపట్నం మండల వ్యవసాయ సలహా మండలి సమావేశం శుక్రవారం నిర్వహించారు. ఈ సందర్భంగా రైతులు తమ సమస్యలను విన్నవించారు. ఆర్‌బీకేల ద్వారా ధాన్యం కొనుగోలు రైతులకు మేలు జరిగిందని హర్షం వ్యక్తం చేశారు. రబీలో మొక్కజొన్న కొనుగోలు ఏర్పాటు చేయాలని కోరారు. ఏడీఏ విశ్వనాథ్‌చౌదరి, ఏవో ప్రశాంతి, సత్యనారాయణ, కృష్ణ, వీఏఏలు అరవింద్, షర్మిల , రైతులు పాల్గొన్నారు .

డిజిటల్ లైబ్రరీ ప్రారంభం



వేటుకూరులో లైబ్రరీని ప్రారంభించిన ఎంపీపీ లలితకుమారి, జెడ్పీటీసీ బాలాజీ

మారేడుమిల్లి: ఏజెన్సీలో స్వచ్ఛంద సంస్థలు గిరిజనుల అభ్యున్నతి కోసం పనిచేయాలని ఎంపీపీ సార్ల లలితకుమారి అన్నారు. మారేడుమిల్లి మండలం వెటుకూరు గ్రామంలో స్వేచ్ఛ స్వచ్ఛంద సంస్థ డైరెక్టర్ శ్రీపతి రాయ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కమ్యూనిటీ డిజిటల్ లైబ్రేరిని జెడ్పీటీసీ సభ్యుడు గొర్లె బాలాజీబాబుతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ సార్ల లలితకుమారి మాట్లాడుతూ లైబ్రేరిని ప్రతి ఒక్కరూ సదివినియోగం చేసుకోవాలని కోరారు. పుస్తక పఠనం, వార్త పత్రికలు చదివి అనేక విషయాలు తెలుసుకోవచ్చన్నారు. జెడ్పీటీసీ సభ్యుడు బాలాజీ మాట్లాడుతూ డిజిటల్ లైబ్రేరీ ద్వారా ప్రపంచంలో జరుగుతున్న సమస్త విషయాలు తెలుసుకోవచ్చన్నారు. విషయాలు తెలుసుకోవాలన్నారు. డిజిటల్ లైబ్రేరీ నిరుద్యోగ యువతకు ఎంతో ఉపయోగమన్నారు. వెటుకూరు సర్పంచ్ ఈతపల్లి మల్లేశ్వరి , తమ్మన్నా , గ్రామ పెద్దలు మురళీకృష్ణ, నారాయణ రావు, జానకి రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

తహసీల్దార్ నర్సమ్మకు వినతి

ముంచంగిపుట్టు: బుంగాపుట్టు పంచాయతీ రంగినిగూడ డీఆర్ డిపోలో 554 మందికి, బాబుశాల పంచాయతీ మత్స్యపురం డీఆర్ డిపోలో 378 మంది రేషన్ లబ్ధిదారులకు మూడు నెలలుగా రేషన్ బియ్యం పంపిణీ చేయడం లేదంటూ శుక్రవారం లబ్ధిదారులు తహసీల్దార్ కార్యాలయం ఎదుట ఆందోళనకు చేశారు. రేషన్ అందకపోవడంతో అవస్థలు పడుతున్నామని, అధికారులు స్పందించాలని కోరారు. ఈ మేరకు తహసీల్దార్ నర్సమ్మకు వినతి పత్రం అందజేశారు. దీనిపై ఆమె స్పందించారు. మత్స్యపురం, రంగినిగూడ డిపోల్లో విచారణ చేసి, రెండు రోజుల్లో రేషన్ బియ్యం అందేలా చర్యలు తీసుకుంటానని తహసీల్దార్ నర్సమ్మ రేషన్‌దారులకు హామీ ఇచ్చారు.దీంతో ఆందోళనను విరమించారు. బంగారుపల్లి, సిరగంపుట్టు, కోసంపుట్టు, మొండిగుమ్మ గ్రామాల రేషన్‌దారులు పాల్గొన్నారు.

పండగలా పింఛన్ల పంపిణీ



మాట్లాడుతున్న ఎంపీపీ శ్రీనివాసులు



కార్యక్రమానికి తరలివచ్చిన గ్రామస్తులు

వై.రామవరం: మండల ఎగువ ప్రాంతం గుర్తేడు గ్రామంలో శుక్రవారం నిర్వహించిన కొత్త, పెరిగిన పింఛన్ల పంపిణీ కార్యక్రమంలో పండగ వాతావరణం కనపించింది. ఎంపీడీవో బి.శ్రీనివాసులు అధ్యక్షతన ఎంపీపీ కడబాల ఆనందరావు, జెడ్పీటీసీ సభ్యురాలు కర్ర వెంకటలక్ష్మి. ఎంపీటీసీ సభ్యురాలు సాదాల లక్ష్మమ్మ, వీరమళ్ళ సుబ్బలక్ష్మి, ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఎంపీపీ ఆనందరావు మాట్లాడుతు ఇచ్చిన మాట తప్పకుండా అన్ని సంక్షేమ పథకాలు తూచ తప్పకుండా అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి జగనన్నదేనన్నారు. ముఖ్యమంత్రి జగనన్న పాలనలో అన్ని వర్గాలకు సమానంగా సంక్షేమ పథకాలు అందిస్తు సుపరిపాలన అందించడంలో దేశంలోనే జగనన్న అగ్రగామిగా నిలిచారన్నారు. దేశంలో మరెక్కడా లేని విధంగా జగనన్న ప్రభుత్వం పింఛన్‌ను రూ.3వేలకు పెంచడం చరిత్రాత్మకమన్నారు. టీడీపీ హయాంలో చంద్రబాబు చేసిన మోసాలను ఎండగట్టారు. డ్వాక్రా మహిళలకు చంద్రబాబు తీరని మోసం చేశారన్నారు.

జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక అసరా పేరుతో మహిళా సంఘాల అప్పులను తీర్చి, ఇచ్చిన మాట నిలబెట్టుకున్నారన్నారు. రానున్న ఎన్నికల్లో సంక్షేమ సారథి ముఖ్యమంత్రి జగనన్నకు పూర్తి మద్దతు ఇచ్చి తిరిగి ముఖ్యమంత్రిని చేయాలని కోరారు. ఇదిలా ఉండగా ఈ పింఛన్ల పండుగకు హాజరైన లబ్ధిదారులంతా పించన్ పెంపుదలను హర్షం వ్యక్తం చేస్తు, ముఖ్యమంత్రి జగనన్నకు జేజేలు కొట్టారు. అనంతరం దారగడ్డ, గుర్తేడు, పాతకోట సచివాలయాల పరిధిలోని 550 మందికి ప్రజాప్రతినిధుల చేతుల మీదుగా లబ్ధిదారులకు పింఛన్ సొమ్మును అందజేశారు. 150 మంది లబ్ధిదారులకు డీ పట్టాలను పంపిణీ చేశారు. డిప్యూటీ తహసీల్దార్ కె.సుధాకరరావు, దారగడ్డ, గుర్తేడు, పాతకోట సచివాలయాల పరిధిలోని గ్రామస్తులు, మండల సచివాలయాల కన్వీనర్ కనకరాజు, నాయకులు భారతిబాబు, విజయ్ కుమార్, సర్పంచ్‌లు, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు పాల్గొన్నారు.

స్వామి వివేకానందునికి ఘన నివాళి



స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎంపీడీవో బాపన్నదొర



చింతూరులో స్వామి వివేకానంద చిత్రపటం వద్ద నివాళులర్పిస్తున్న అధ్యాపకులు

అడ్డతీగల: స్వామి వివేకానంద జయంతి కార్యక్రమాన్ని అడ్డతీగల మండల పరిషత్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు.ఎంపీడీవో కె.బాపన్నదొర, ఈవోపీఆర్డీ చిన్నబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో తొలుత స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. సమాజాన్ని జాగృతం చేయడానికి స్వామి వివేకానంద తీసుకున్న ఆచరణీయమైన మార్గాన్ని నేటి యువత అవగతం చేసుకోవాలని ఎంపీడీవో కె.బాపన్నదొర చెప్పారు. వివేకానందుని జీవితాన్ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు.

చింతూరు: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో స్వామి వివేకానంద జయంతి సందర్భంగా శుక్రవారం జాతీయ యువజన దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా స్వామి వివేకానంద చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ప్రిన్సిపాల్ రత్నమాణిక్యం మాట్లాడుతూ స్వామి వివేకానంద తన బోధనలతో ప్రపంచవ్యాప్తంగా లక్షలాది యువకులను ప్రేరేపించారని తెలిపారు. ఉన్నతమైన వ్యక్తిత్వంతో ఆధ్యాత్మిక విషయాలు, సనాతన ధర్మం గురించి ప్రపంచానికి వివరించారన్నారు. వైస్ ప్రిన్సిపాల్ ముల్లి శేఖర్, అధ్యాపకులు వెంకట్రావు, పద్మ, అప్పనమ్మ, హారతి, శకుంతల, శైలజ పాల్గొన్నారు.

క్రీడలతో మానసిక ఉల్లాసం

కూనవరం: చినార్కూరులో సంక్రాంతి సంబరాల్లో భాగంగా మహిళలు, చిన్నారులకు ఆటల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న గ్రేడ్–2 హెచ్ఎం చిచ్చడి బాబూరావు, మెడికల్ అండ్ హెల్త్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు జోగారావు మాట్లాడుతూ క్రీడలతో మానసిక ఉల్లాసం కలుగుతుందన్నారు. ఆటల పోటీల్లో అందరూ పాల్గొవాలని కోరారు. అనిల్, శేషారావు, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

హోరాహోరీగా ఆడుదాం ఆంధ్రా



సూకురులో క్రికెట్ ఆడుతున్న క్రీడాకారులు



విజేతగా నిలిచిన వై.రామవరం టీమ్

హుకుంపేట: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న ఆడుదాం ఆంధ్రా పోటీల్లో క్రీడాకారులు ప్రతిభను కనపరుస్తున్నారు. మండలంలోని సూకూరులో గురువారం మండల స్థాయి క్రికెట్ టోర్నీ నిర్వహించారు. పోటీల్లో 26 జట్లు పాల్గొన్నాయి.

వై.రామవరం: ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రారంభించిన ఆడుదాం ఆంధ్రా కార్యక్రమంలో భాగంగా మండలంలోని వై.రామవరం గ్రామ సచివాలయాల వద్ద శుక్రవారం మండలస్థాయి క్రికెట్ ఫైనల్ పోటీలు నిర్వహించారు. ఈవోపీఆర్డీ డి.శివకుమార్ పర్యవేక్షణలో పంచాయతీ కార్యదర్శి మధుసూధనరాజు, అధ్యక్షతన శుక్రవారం నిర్వహించిన మండలస్థాయి ఫైనల్ క్రికెట్ పోటీల్లో వై.రామవరం టీమ్ విన్నర్స్ కాగా, పనసలపాలెం టీమ్ రన్నర్స్‌గా నిలిచారు. వై.రామవరం క్రికెట్ టీమ్‌ను డివిజన్ స్థాయి క్రికెట్ పోటీలకు ఎంపిక చేశారు. సర్పంచ్ పల్లాల బాలు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాజవొమ్మంగి: క్రికెట్‌లో జడ్డంగి టీంపై రాజవొమ్మంగి–2 విజయం సాధించింది. వాలీబాల్‌లో జడ్డంగి గెలిచింది. షటిల్ బ్యాడ్మింటన్‌లో చెరకుంపాలెం గెలుపొందింది. మహిళా విభాగంలో గడుఓకుర్తిపై జడ్డంగి గెలిచింది. కబడ్డీలో అమీనాబాద్‌పై రాజవొమ్మంగి–2 క్రీడాకారులు విజయకేతనం ఎగురవేశారు. విజేతలకు ఎంపీపీ గోము వెంకటలక్ష్మి బహుమతులు అందజేశారు.